క్లుప్తంగా

ఓటు వజ్రాయుధం



శెట్టూరులో ఓటుహక్కుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

శెట్టూరు: పౌరులకు ఓటుహక్కు ఒక వజ్రాయుధమని తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీఓ నరసింహమూర్తి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద మానవహారంగా ఏర్పడి ప్లకార్డులతో ఓటుహక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి బస్టాండ్ వరకూ ర్యాలీ చేపట్టారు. విద్యార్థులు ప్లకార్డులు చేతపట్టి బులెట్ కన్న బ్యాలెట్ మిన్న అంటూ నినాదాలు చేశారు. ప్రతి ఓటరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ వాణిదేవి, వీఆర్ఓ తిప్పేస్వామి, పంచాయతీ కార్యదర్శి వ్యాసరావు, డిజిటల్ అసిస్టెంట్ నాగరాజు, సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన పదో తరగతి పరీక్షలు

కూడేరు: పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. బుధవారం సోషల్ పరీక్ష జరగ్గా కూడేరు హైస్కూల్ కేంద్రంలో 251 మందికిగాను 225 మంది విద్యార్థులు హాజరైనట్లు చీఫ్ డిపార్ట్‌మెంట్ అధికారులు దిలీప్‌కుమార్, నరహరి తెలిపారు. అలాగే కేజీబీవీ కేంద్రంలో 113 మందికిగాను 101 మంది విద్యార్థులు హాజరైనట్లు అధికారులు తెలిపారు. మొత్తం 38 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరైనట్లు ఎంఈఓ చంద్రశేఖర్ తెలిపారు.

బాల్య వివాహాలతో అనర్థాలు



మాట్లాడుతున్న సీడీపీఓ వనజా అక్కమ్మ

శెట్టూరు: పదో తరగతి తరువాత పెళ్లి చేసుకోకుండా పదకొండో తరగతి చదవాలని సీడీపీఓ వనజా అక్కమ్మ సూచించారు. బుధవారం మండల పరిధిలోని ములకలేడులో ఉన్నత పాఠశాలలో ఆర్డీటీ, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్డీటీ టీం లీడర్ ఆదినారాయణ లఘు చిత్రాలతో బాల్య వివాహాలు, లైంగిక వేధింపులపై వివరించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, బాలల హక్కులపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు అరికట్టడానికి అందరూ కృషి చేయాలన్నారు. మీ పరిధిలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే టోల్‌ఫ్రీ నంబర్లు 1098, 100, 112 ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం పట్టివేత

బ్రహ్మసముద్రం: మండలంలోని ఎరడికెర చెక్‌పోస్టు వద్ద బుధవారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. కళ్యాణదుర్గానికి చెందిన బి.మధు అనే వ్యక్తి ద్విచక్ర వాహనంలో కర్ణాటక మద్యం తరలిస్తూ పట్టుబడ్డాడు. అతడి నుంచి 197 కర్ణాటక మద్యం ప్యాకెట్లు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పరుశురాముడు తెలిపారు.

అప్పాజీపాళ్యంలో చోరీ

కుందుర్పి: అప్పాజీపాళ్యంలో మంగళవారం అర్ధరాత్రి ఆరుగురు దుండగులు జయరామప్ప అనే రైతు ఇంట్లో చొరబడి ర రూ.10 వేల నగదు ఎత్తుకెళ్లారు. గమనించిన చుట్టు పక్కల వారు కేకలు వేశారు. దుండగులు రెండు బైకుల్లో కర్ణాటక కొత్తపల్లి వైపు పరారైనట్లు బాధితులు జయరామప్ప, వెంకటేష్, హనుమయ్య తదితరులు తెలిపారు. కర్ణాటక సరిహద్దు గ్రామాల్లో పోలీసులు రాత్రిళ్లు గస్తీ నిర్వహించాలని సర్పంచ్ గంగాధర, ఎంపీపీ కమలమ్మ కోరారు.

రైతులకు సూచనలివ్వండి

కూడేరు: స్థానిక వ్యవసాయ కార్యాలయంలో బుధవారం మండల వ్యవసాయాధికారి విజయ కుమార్ రైతు భరోసా సిబ్బందితో సమావేశమయ్యారు. రబీలో సాగు చేసిన పంట పొలాలను పరిశీలించి ఆశాజనకంగా దిగుబడులు వచ్చేందుకు తగిన సలహా, సూచనలు ఇవ్వాలని సూచించారు. అలాగే పంటలకు సోకే తెగుళ్ల వాటి నివారణకు పిచికారీ చేయాల్సిన మందులపై అవగాహన కల్పించాలన్నారు.

హుండీ కానుకల లెక్కింపు



హుండీ కానుకలను లెక్కిస్తున్న దృశ్యం

ఉరవకొండ: ప్రసిద్ధ ఉరవకొండ గవిమఠం చంద్రమౌళీశ్వరస్వామికి సంబంధించిన హుండీ కానుకలను బుధవారం లెక్కించారు. 2023 సెప్టెంబర్ 27 నుంచి 2024 మార్చి 27 వరకు భక్తులు హుండీ ద్వారా సమర్పించిన కానుకలను లెక్కించినట్లు గవిమఠం సహాయ కమిషనర్ చిట్టెమ్మ, పర్యవేక్షణ అధికారి విజయ్ కుమార్ తెలిపారు. రూ.లక్ష ఆదాయం వచ్చిందన్నారు. కార్యక్రమంలో మఠం సిబ్బంది మధు, నారాయణస్వామి, గోపి పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు ప్రజాశీస్సులు

- వైఎస్సార్‌సీపీ విజయం ఖాయం
- ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి ధీమా



రాయదుర్గం 12వ వార్డులో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గంటౌన్: జగన్ సంక్షేమ పాలనకు ప్రజాశీస్సులు మెండుగా ఉన్నాయని రాయదుర్గం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. తమ కుటుంబాలకు, పిల్లలకు, ఆడబిడ్డలకు మంచి జరిగిందని, జగనన్నకు తప్పకుండా ముఖ్యమంత్రిని చేసుకుంటామని ప్రజలే చెబుతున్నారన్నారు. బుధవారం పట్టణంలోని 12వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, పట్టణ కన్వీనర్ అరవ శివప్పతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలకు మంచి జరగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి రావాలని వివరించారు. గత టీడీపీ ప్రభుత్వానికి, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ఉన్న తేడాను గమనించాలన్నారు. స్థానికుడిగా రాయదుర్గం అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని మెట్టుగోవిందరెడ్డి హామీ ఇచ్చారు. మే 13న జరిగే ఎన్నికల్లో మరోసారి ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా శంకర్‌నారాయణను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

మోసం చేయడమే చంద్రబాబు అజెండా

రాజకీయ మనుగడ, అధికారం కోసం బీజేపీ–జనసేనతో పొత్తు పెట్టుకుని ప్రజలను మోసం చేసేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని మెట్టు గోవిందరెడ్డి ధ్వజమెత్తారు. మూడు సార్లు ముఖ్యమంత్రిగా ఉన్నా ఆయన ప్రజలకు ఎటువంటి మేలూ చేయలేకపోయారన్నారు. జనరంజక జగన్ పాలనలో చంద్రబాబుకు దిక్కుతోచడం లేదన్నారు. అందుకే ఎలాగైనా అధికారంలోకి రావాలని కుట్రలు, కుతంత్రాలు పన్నుతున్నారని, ప్రజలు వీటిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఎన్ని పార్టీలు ఏకమైనా.. ఎన్ని కుట్రలు పన్నినా వైఎస్సార్‌సీపీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు వలిబాషా, శ్రీనివాసయాదవ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పొరాళ్ల శివకుమార్, అంపారెడ్డి, కౌన్సిలర్లు పొరాళ్ల గోవిందరాజులు, శ్రీనివాసరెడ్డి, గౌని లావణ్య, డిష్ గోవిందు, వన్నూరుస్వామి, షబ్బీర్, పైతోట సంజీవప్ప, మంజునాథ, వార్డు ఇన్‌చార్జ్‌లు గోనబావి నిజాముద్దీన్, గంగాధర్‌యాదవ్, గోల్డ్ ఇస్మాయిల్, పైతోట రఘు, మాజీ కౌన్సిలర్లు నాగప్ప, రఘురాం, నాయకులు వెంకటరెడ్డి, వంశీ, కొలిమి ఆనంద్, అబుబకర్, అజయ్, పవన్ కుమార్, అన్వర్‌బాషా, చంద్ర, రఫీక్, తిరుమలేశ తదితరులు పాల్గొన్నారు.

గెలుపెవరిదో ప్రజాక్షేత్రంలో తేల్చుకుందాం

సార్వత్రిక ఎన్నికల్లో గెలుపెవరిదో ప్రజాక్షేత్రంలో తేల్చుకుందామని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు, మాజీ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులును దూషించిన నీవు బీజేపీ–టీడీపీ కండువాలు వేసుకుని వారి తరఫున ఓట్లు అడగాలంటూ మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డికి సవాల్ చేశారు. ‘మెట్టు గోవిందరెడ్డి గెలవలేడు’ అని కాపు చేసిన వ్యాఖ్యలపై ఆయన పై విధంగా స్పందించారు. బుధవారం పట్టణంలోని 12వ వార్డులో ఎన్నికల ప్రచారంలో ఉన్న ఆయన ఈ విషయమై మీడియాతో మాట్లాడారు. ఇన్ని రోజులు మోదీని తిట్టిన చంద్రబాబు అదేనోటితో ఇప్పుడు పొగుడుతున్నారని, బీజేపీలో చేరిన కాపు కూడా తనను విమర్శించి స్వయం సంతృప్తి పొందేదానికన్నా రెండు కండువాలతో టీడీపీ కోసం ఓట్లు అడగాలని సూచించారు. రాజకీయాల్లో ప్రత్యర్థులు ఎదుటి పార్టీ అభ్యర్థిని ఓడించాలని చూడటం సర్వసాధారణమన్నారు. గెలుపోటముల న్యాయ నిర్ణేతలు ప్రజలేనని, ఎవరు నమ్మకద్రోహులో వారే తేలుస్తారన్నారు. అంతేగానీ మైండ్ గేమ్ విమర్శలతో ప్రజల్లో జగన్‌పై గూడు కట్టుకున్న నమ్మకాన్ని చెరిపివేసే దమ్ము, ధైర్యం ఎవరికీ లేదన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



ఎర్రిస్వామిని పరామర్శిస్తున్న విశ్వేశ్వరరెడ్డి

కూడేరు: కలగళ్లకు చెందిన వైఎస్సార్‌సీపీ నేత, వాటర్ షెడ్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి తల్లి ఇటీవల మృతి చెందింది. బుధవారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి ... భాస్కర్‌రెడ్డి ఇంటికెళ్లి పరామర్శించారు. అలాగే మరో నాయకుడు ఎర్రిస్వామి శస్త్ర చికిత్స చేయించుకున్న విషయం తెలుసుకొని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం అంతరగంగ గ్రామంలో వలంటీర్ తేజస్విని భర్త మహేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని విశ్వ పరామర్శించారు.

నేడు లలితమ్మ వైకుంఠ సమారాధన

వజ్రకరూరు: మండల పరిధిలోని కొనకొండ్ల గ్రామంలో గురువారం మధ్యాహ్నం 12 గంటలకు తన మాతృమూర్తి వై.లలితమ్మ వైకుంఠ సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ, ప్రివిలేజ్ కమిటీ చైర్మన్ వై.శివరామిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ప్రతి ఒక్కరూ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.

పేదల పార్టీని మళ్లీ గెలిపించండి



ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య



నరేంద్రకు పార్టీ కండువా వేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య

- ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య
- గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం

కంబదూరు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పథకాలు అమలు చేశారు. పేదల పక్షాన నిలిచే వైఎస్సార్‌సీపీని మళ్లీ గెలిపించాలని ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య పిలుపునిచ్చారు. బుధవారం కంబదూరు మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్, పాత ఎస్సీ కాలనీ, పోస్టాఫీస్ ప్రాంతం, ఆర్డీటీ కాలనీ, లక్ష్మీదేవమ్మ కాలనీ, గుండ్లపల్లి కాలనీ, జోగిని కాలనీల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థికి ఆయా కాలనీవాసులు మంగళ హారతులు, పూలవర్షంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ రంగయ్య ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధిని వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జగనన్న అహర్నిశలు శ్రమించారన్నారు. అనుక్షణం పేదల సంక్షేమం కోసం పరితపిస్తున్న ఏకైక వ్యక్తి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని చెప్పారు. వెనుకబడిన వర్గాలను చంద్రబాబు ఓటు బ్యాంక్‌గా వాడుకుని వదిలేశారనానరు. అయితే జగనన్న నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీ అంటూ వారిని అక్కున చేర్చుకున్నారని కొనియాడారు. సంక్షేమ పథకాలను అందించడంతో పాటు నామినేటెడ్ పదవులు ఇచ్చి అండగా నిలిచారన్నారు. పేదల సంక్షేమం కోసం పాడుపడుతున్న జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, బీసీ, రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శులు గోవిందు, హనుమంత రాయుడు, మండల కన్వీనర్ బాలరాజు, సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్, మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ రామ్మోహన్, జిల్లా కమిటీ సభ్యుడు నీలి శంకరప్ప, వైస్ ఎంపీపీ భీమేష్, నాయకులు తిమ్మరాయుడు, దొణస్వామి, బిక్కి హరి, సుధీర్, చందన శివాజీ, బొమ్మయ్య, మల్లూరి వెంకటేశులు, ఎంపీటీసీలు కుమార్, మల్లేశ్, సోమశేఖర్, రమేష్, సర్పంచులు రాజగోపాల్, అమర్, జిల్లా అనుబంధ సంఘాల సభ్యులు నారప్ప, వడ్డే వెంకటప్ప, విల్సన్, క్రాంతి, గోపి, రాజు, పవన్, రామస్వామి, లోకేష్, మైనార్టీ నాయకులు ఫయాజ్, దాదు, వడ్డే అంజి, నాగు, వసంతరాయుడు, చంద్ర, కొడతల ప్రసాద్, బేల్దారి హనుమంతరాయుడు, విద్యార్థి విభాగం నాయకులు ధనరాజ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

‘బలవంతంగా టీడీపీలో చేర్చుకున్నారు’

కంబదూరు: టీడీపీలో చేరడం తనకు ఇష్టం లేకున్న కొంత మంది వ్యక్తులు తనకు బలవంతంగా టీడీపీ కండువా వేశారు. టీడీపీలో చేరినట్లు ప్రచారం చేశారని కంబదూరుకు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త నరేంద్ర తెలిపాడు. మంగళవారం టీడీపీలో చేరినట్లు ప్రచారం జరగడంతో బుధవారం తిరిగి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. అతడికి ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య కండువా వేసి సాదరంగా వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నీలిమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రూ.50 లక్షలు పనులు చేయించా

కుందుర్పి: ఎంపీగా తన సొంత ఖర్చులతో రూ.50 లక్షలు వెచ్చించి మండలంలోని వివిధ గ్రామాల్లో తాగునీరు, రోడ్ల మరమ్మతులు చేయించినట్లు ఎంపీ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఎర్రగుంట గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. జగనన్న మరోసారి సీఎం అయితే రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలిస్తారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాధాస్వామి, ఎంపీపీ నాగరాజు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి, సింగిల్ విండో డైరెక్టర్ వన్నూరెడ్డి, సర్పంచ్ విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?



ఇంటింటి ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి

- ఎమ్మెల్యే కేశవ్‌కు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వ సవాల్

ఉరవకొండ: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయంలో ఉరవకొండ పట్టణ అభివృద్ధి ఎంతో మెరుగ్గా జరిగింది. ఎమ్మెల్యే కేశవ్ .. ఉరవకొండ పట్టణ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? అని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి సవాల్ విసిరారు. బుధవారం ఉరవకొండ పట్టణంలోని 11వ వార్డులో ఆయన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. స్థానిక చౌడేశ్వరీ ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఇంటింటి ప్రచారాన్ని విశ్వ ప్రారంభించారు. ఐదేళ్లలో జరిగిన సంక్షేమాభివృద్ధిని చూసి ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలన్నారు. 99 శాతం హామీలు అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రికార్డు సృష్టించారన్నారు.

రూ.10 కోట్లతో అభివృద్ధి పనులు

వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల పాలనలో ఉరవకొండ పట్టణంలో రూ.10 కోట్లతో ప్రతివార్డులో మౌలిక వసతులు కల్పించామని విశ్వ పేర్కొన్నారు. తాగునీటి ఎద్దడిని పరిష్కరించేందుకు వంద ఫిస్టన్ ట్యాంకులు ఏర్పాటు చేశామన్నారు. అలాగే రూ. 4 కోట్ల వ్యయంతో జేజేఎం ద్వారా ప్రతి ఇంటికీ కొళాయి కనెక్షన్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో దాదాపు రూ.4 కోట్లతో అభివృద్ధి, సంక్షేమం పథకాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. ఉరవకొండ పట్టణంలో దాదాపు 3 వేల మందికి ఇంటి పట్టాలు అందించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేనన్నారు. కేశవ్ కోర్టుల్లో కేసులు వేసి ఇంకా కొందరికి పట్టాలు రాకుండా అడ్డుకుంటున్నాడని, ఇవి కూడా కోర్టులో పరిష్కారం కాగానే అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ సభ్యురాలు ఏసీ పార్వతమ్మ, సర్పంచ్ లలితమ్మ, ఉపసర్పంచ్ వన్నప్ప, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, మండల సమన్వయకర్త ఓబన్న, వార్డు సభ్యురాలు గుత్తి బానుబీ, తాజుద్దీన్, ఎంపీటీసీ సభ్యులు వన్నూర్‌సాబ్, అన్వర్, ఇంతియాజ్, రఫీక్, జిలాన్, మిట్టశంకర్, బాలజీ, జగన్నాథ్, పోసా మల్లికార్జున, మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులు చంద్రమ్మ, తిప్పయ్య, కురుబ, ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు గోవిందు, వెంకటేష్, బసవరాజు, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ మీరంబాషా, పామిడి సలీం, ఆసీఫ్, జిలాన్, చేనేత విభాగం నేతలు ఎంసీ నాగభూషణం, మిడతల చంద్రమౌళీ, గట్టు ఎర్రిస్వామి, సాధుకుళ్లాయిస్వామి, నిమ్మల వెంకటరమణ, బీరేశివ, కాసుల అంజి తదితరులు పాల్గొన్నారు.

నివాళి



గుమ్మఘట్ట: బేలోడు వైఎస్సార్‌పీపీ సీనియర్ నాయకుడు జయరామిరెడ్డి మాతృమూర్తి గౌరమ్మ (83) అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి బుధవారం గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట సర్పంచ్ ఉమేష్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతరెడ్డి, నాయకులు తాళ్లకెర వీరభద్రరెడ్డి, సుధాకర్‌రెడ్డి, బేలోడు రామాంజినేయులు, ఖాసీం, వైస్ సర్పంచ్ రామాంజనేయులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం సరఫరాకు చెక్



మాట్లాడుతున్న సెబ్ డిప్యూటీ కమిషనర్

కణేకల్లు: ఎన్నికల వేళ కర్ణాటక నుంచి అక్రమంగా మద్యం సరఫరా కాకుండా చర్యలు చేపట్టాలని సెబ్ డిప్యూటీ కమిషనర్ పి.నాగమద్దయ్య అధికారులను ఆదేశించారు. కణేకల్లు సెబ్ పోలీసు స్టేషన్‌ను అసిస్టెంట్ ఎన్ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ బి.శ్రీరామ్‌తో కలిసి డిప్యూటీ కమిషనర్ సందర్శించారు. సెబ్ సీఐ మురళీ కిషోర్, ఎస్ఐ ప్రసాద్‌రావు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

జోరుగా ఎన్నికల ప్రచారం

బెళుగుప్ప: మండల పరిధిలోని బూదివర్తి గ్రామంలో బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పకడ్బందీగా సంక్షేమ పథకాలు అందిస్తున్న వైఎస్సార్‌సీపీకే మరోసారి పట్టంకట్టాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ అభ్యర్థి మాలగండ్ల శంకర్‌నారాయణలను అత్యధిక మెజార్టీలతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న, బెళుగుప్ప సహకార సంఘం అధ్యక్షుడు శివలింగప్ప, జెడ్పీటీసీ సభ్యురాలు మమత, రాష్ట్ర నాయకుడు త్రిలోక్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మచ్చన్న, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ప్రశాంత ఎన్నికలే లక్ష్యం

- ఓటరు స్వేచ్ఛకు ఇబ్బంది లేకుండా చర్యలు
- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఊరుకోం
- ‘సాక్షి’తో కళ్యాణదుర్గం డీఎస్పీ శ్రీనివాసులు



రాయదుర్గం: సార్వత్రిక ఎన్నికలు ప్రశాతంగా నిర్వహించాలన్నదే తమ ముందున్న లక్ష్యమని కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు తెలిపారు. బుధవారం ఆయన రాయదుర్గం అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ‘సాక్షి’ తో ప్రత్యేకంగా మాట్లాడారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఓటరు స్వేచ్ఛకు ఇబ్బంది లేకుండా పటిష్ట చర్యలు చేపట్టామన్నారు. ఎన్నికల నియామవళి ఉల్లఘించే వారిపై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా పోలీస్ శాఖ తరఫున విస్తృత అవగాహన చేపట్టామన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు విషయాలపై ముచ్చటించారు. ఆయన మాటల్లోనే..

ఎన్నికలకు ఏర్పాట్లు ఇలా..

పోలీస్ డివిజన్‌లోని రెండు అర్బన్ (కళ్యాణదుర్గం, రాయదుర్గం) ప్రాంతాలు, 11 మండలాలు ఉన్నాయి. వీటి పరిధిలో 6 ఫ్లయింగ్ స్క్వాడ్ టీములతో పాటు ఎంపీడీఓల పరిధిలో మరో 15 టీముల్ని ఏర్పాటు చేశాం. ఇప్పటికే అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో 25 చెక్‌పోస్టులు అందుబాటులోకి తీసుకొచ్చాం. నిత్యం తనిఖీలు చేపట్టి మద్యం, నగదు అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేశాం.

కట్టుదిట్ట భద్రత

పోలీస్ డివిజన్‌లో ఇప్పటికే ఒక బెటాలియన్ (100) మంది బీఎస్ఎఫ్ బలగాలు వచ్చాయి. ప్రస్తుతం వారితోనే రెండు ప్రాంతాల్లోనూ కవాతు పూర్తిచేశాం. ఎన్నికల నాటికి మరో బెటాలియన్ వచ్చే అవకాశం ఉంది.

శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు

శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాం. డివిజన్‌లో లైసెన్స్ కలిగిన 60 తుపాకులను స్వాధీనం చేసుకున్నాం. పాతనేరస్తులు, అల్లర్లకు పాల్పడే వారిని ఇప్పటి వరకు 1,551 మందిని గుర్తించి బైండోవర్ చేశాం. రౌడీషీటర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ ఇచ్చాం.

అక్రమాల కట్టడి ఇలా..

జిల్లాలోనే రాయదుర్గం, కళ్యాణదుర్గం ప్రాంతాల్లో అత్యధికంగా కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లో 25 చెక్‌పోస్టులను అందుబాటులోకి తీసుకొచ్చాం. నిరంతర నిఘా పెంచాం. ఇప్పటికే రూ.1,51,49,680 నగదు సీజ్‌చేయగా, కర్ణాటక మద్యం 240 బాక్సులు (21,793 టెట్రా పాకెట్లు), 41 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని నిందితులపై కేసులు నమోదు చేసి జైలుకు పంపాం.

పటిష్టంగా కోడ్ అమలు

సార్వత్రిక ఎన్నికల్లో కోడ్‌ను పటిష్టంగా అమలు చేస్తున్నాం. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల పరిధిలో రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, బ్యానర్లు, ఉండకూడదు. అటువంటివి కనిపిస్తే ఫిర్యాదులు చేయొచ్చు. ఇందుకోసం ప్రత్యేకంగా సీ–విజిల్ యాప్‌ను ఎన్నికల కమిషన్ అందుబాటులోకి తెచ్చింది. డివిజన్‌లో ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్‌లు వీటిపై నిరంతరం పర్యావేక్షిస్తాయి. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తిచేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాం.

సంక్షిప్త సమాచారం

29న విజయ సంకల్పయాత్ర

విడపనకల్లు: మండల పరిధిలోని హావళిగి గ్రామంలో ఈనెల 29న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి తనయుడు, వైఎస్సార్‌సీపీ రాయలసీమ జోన్ ఇన్‌చార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి ఆధ్వర్యంలో విజయ సంకల్ప యాత్ర నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ బోయ బసన్న తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

గోవిందవాడ పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

బొమ్మనహాళ్: గోవిందవాడ పంచాయతీ కార్యదర్శి వన్నూరుస్వామి సస్పెండ్ అయినట్లు ఎంపీడీఓ విజయమ్మ తెలిపారు. కార్యదర్శి గత ఏడాది జనవరి 26 నుంచి కనిపించకుండా పోయారని, ఇదే విషయాన్ని గతంలోనే కలెక్టర్‌కు నివేదిక పంపిచామని పేర్కొన్నారు. దీంతో కార్యదర్శి వన్నూరుస్వామిని సస్పెండ్ చేస్తూ కలెక్టర్ గౌతమి ఉత్తర్వులు జారీ చేశారని ఎంపీడీఓ తెలిపారు.

పరీక్ష కేంద్రాల తనిఖీ

కణేకల్లు: కణేకల్లులోని జెడ్పీబాలుర హైస్కూల్, మోడల్ స్కూల్, శ్రీ విద్యానికేతన్, అతావుల్లా స్కూల్‌లో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాలను డీఎస్పీ శ్రీనివాసులు బుధవారం తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ గురించి అక్కడున్న చీఫ్ సూపరింటెండెంట్‌లను అడిగి తెలుసుకున్నారు.

గుండెపోటుతో సబార్డినేట్ మృతి

బొమ్మనహాళ్: మండల కేంద్రమైన బొమ్మనహాళ్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సబార్డినేట్ పురుషోత్తం (45) గుండెపోటుతో బుధవారం మృతి చెందారు. ఆస్పత్రి సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి

బొమ్మనహాళ్: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహిచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని డీఎస్పీ శ్రీనివాసులు కోరారు. మండలంలోని ఉద్దేహాళ్, దర్గాహొన్నూరు, గోవిందవాడ, బొమ్మనహాళ్ గ్రామాల్లో బుధవారం బీఎస్ఎఫ్ బలగాలతో కవాతు నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. రాయదుర్గం రూరల్ సీఐ ప్రసాద్, ఎస్ఐలు శ్రీనివాసులు, గురు ప్రసాద్‌రెడ్డి, శ్రీనివాసులు, వెంకటేశులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా ఎర్రితాత రథోత్సవం

ఉరవకొండ: వై.రాంపురంలో ఎర్రితాత రథోత్సవం బుధవారం వైభవంగా జరిగింది. తొలుత ఉత్సవమూర్తిని ఊరేగింపుగా మహారథంపై కొలువుదీర్చి పూజలు చేశారు. తర్వాత రథోత్సవం నిర్వహించారు.